# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 26- ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 30 | పేజీలు 08 | వెల : 6/-


## భగవద్గీత స్ఫూర్తితోనే..

# ఆక్రమణల కూల్చివేతలు..

- చెరువులు కబ్జా చేస్తే ఎవర్నీ ఉపేక్షించం
- ఎన్ని వత్తిళ్లు వచ్చినా కూల్చేస్తాం
- భవిష్యత్ తరాలకు వాటిని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే .. సీఎం రేవంత్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నగరంలోని అక్రమ కట్టడాల కూల్చివేతకు స్ఫూర్తి 'భగవద్గీత' అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. ధర్మాన్ని రక్షించేందుకు 'గీత'లో శ్రీకృష్ణుడు బోధించిన యుద్ధనీతి స్ఫూర్తితోనే ప్రజల జీవన విధానంలో, సంస్కృతిలో భాగమైన చెరువులను సంరక్షించే మహాయజ్ఞానికి తమ ప్రభుత్వం నాంది పలికిందన్నారు. "ప్రజా ప్రతినిధులు విధి నిర్వహణలో భాగంగా తెలియకుండా కొన్ని తప్పులు చేస్తుంటారు. వాటిని సవరించుకోడానికి తెలిసి కొన్ని మంచిపనులు కూడా చేయాలన్నది నా ప్రగాఢ విశ్వాసం. ఆ క్రమంలోనే చెరువులను కబ్జాదారుల చెర నుంచి విముక్తి చేయాలన్న ఏకైక లక్ష్యంతో.. మా మీద ఎంత ఒత్తిడి వచ్చినా, ఎవరినీ వదలకుండా ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం" అని ముఖ్యమంత్రి అన్నారు. ఆదివారం హరేకృష్ణ భక్తి ఉద్యమం ఆధ్వర్యంలో కోకాపేటలో చేపట్టిన హరేకృష్ణ హెరిటేజ్ టవర్స్ నిర్మాణ ప్రక్రియలోని అనంత శేష స్థాపన కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనకు విద్యార్థులు వేద మంత్రోచ్ఛారణలతో ఘనస్వాగతం పలికారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజలో పాల్గొన్న అనంతరం సీఎం కీలకోపన్యాసం చే శారు. "హైదరాబాద్‌ను వరదల నుంచి సంరక్షించడం కోసం ఆనాడు నిజాం ప్రభుత్వం.. మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి నిపుణుల సూచనలతో హియాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాలను నిర్మించింది. మొన్నటికి మొన్న కృష్ణా, గోదావరి ఎండిపోయి, వేసవిలో తాగునీటి

మిగతా 7లో..

## హైడ్రా పేరుతో రాజకీయ కుట్ర

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే టార్గెట్
- పార్టీ మారలేదనే పల్లాపై కక్ష సాధింపు
- ఆ కుటుంబంపై ఇప్పటికే ఆరు కేసులు
- పల్లా విద్యాసంస్థలు బఫర్‌జోన్‌లో ఒక్క అంగుళం ఉన్నా మేమే కూల్చేస్తం
- అనుమతులున్నా బుల్డోజింగ్ సరికాదు
- రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి
- రుణమాఫీపై సర్కారు కుంటిసాకులు
- మాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- రుణమాఫీ చేయలేక కాంగ్రెస్ డైవర్షన్ డ్రామాలు : మాజీ మంత్రి హరీశ్‌రావు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రాజకీయ కుట్రలకు పాల్పడుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ సర్కార్ ప్రతీకార రాజకీయాలకు తెర లేపిందని విమర్శించారు. "కాంగ్రెస్ కండువా కప్పుకోండి.. లేకుంటే ఇబ్బంది పెడతాం అన్నట్టు వ్యవహరిస్తున్నది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు పెడుతున్నారు. పటాన్ చెరువు ఎమ్మెల్యేపై అక్రమ మైనింగ్ కేసులు పెట్టి రూ.300 కోట్ల పెనాల్టీ వేశారు. నానా ఇబ్బందులు పెట్టి కాంగ్రెస్ కండువా కప్పారు. ఆ పార్టీలో చేరగానే మైనింగ్ కేసు అటకెక్కింది. బీఆర్ఎస్ మరో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భయంభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారు" అని హరీశ్ విమర్శించారు. రుణమాఫీని పక్కదారి పట్టించేందుకు డైవర్షన్ రాజకీయాలు నడుపుతున్నారని ఆరోపించారు. "రాష్ట్రంలో అర్హులైన సగం మందికి కూడా రుణమాఫీ కాలేదు. మంత్రులు రుణమాఫీ పైన కుంటిసాకులు చెప్పుతున్నారు. సాంకేతిక కారణాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. తక్షణమే రైతు భరోసా ఇవ్వడంతో పాటు వెంటనే రైతులందరికీ రుణమాఫీ చేయాలి" అని డిమాండ్ చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యాతో ప్రజలు పిట్టల్లాగా రాలిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని విమర్శించారు. "ప్రయివేటు అస్పత్రుల్లో బెడ్స్ కోసం రోగులు అష్టకష్టాలు పడుతున్నారు. గతేడాదితో పోలిస్తే 36శాతం డెంగ్యూ కేసులు పెరిగాయి. ప్రభుత్వ దవాఖానాల్లో మందుల్లేవు. గాంధీ ఆస్పత్రిలో సాధారణ మందులు కూడా అందుబాటులో లేవు. వీటి నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు రేవంత్ సర్కార్ హైడ్రా నాటకమాడుతోంది" అని విమర్శించారు. నెలకు రూ. 8,125 కోట్ల చొప్పున ఎనిమిది నెలల్లో రూ. 65 వేల కోట్ల అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ అప్పు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ముఖ్యమంత్రి అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికైనా హైడ్రా డ్రామాలు పక్కన పెట్టి అర్హులైన రైతులకు రుణమాఫీ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## రూ. 175కోట్ల భారీ సైబర్ క్రైమ్

### సైబర్ క్రైం నేరగాళ్ల చేతివాటం

### సహకరించిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ చేసిన సీఎస్‌బీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) పాతబస్తీ బ్రాంచ్ నుంచి ఏకంగా రూ.175 కోట్లను సైబర్ నేరస్తులు స్వాహా చేశారు. ఇందుకు కమీషన్లు తీసుకొని సహకరించిన హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు నేరస్తులను రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్‌బీ) అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ఘరానా మోసానికి పాల్పడిన అసలు నిందితుల కోసం దర్యాప్తు సాగిస్తున్నామని సీఎస్‌బీ డైరెక్టర్‌తో పాటు రాష్ట్ర సీఐడీ డీజీపీ శికా గోయెల్ తెలిపారు. ఆమె వివరాల ప్రకారం.. పాతనగరంలోని షంషీర్‌గంజ్‌లో గల ఎస్బీఐ బ్రాంచ్‌లో నెల క్రితం విజయనగర కాలనీకి చెందిన షోయెబ్ తాఖీర్, మొఘల్‌పురాకు చెందిన మహ్మద్ బాజీర్‌లు కలిసి ఆరు ఖాతాలను తెరిచారు. వృత్తిరీత్యా ఆటో డ్రైవర్లు అయిన ఈ ఇద్దరు కూడా తమకు మధ్యవర్తులుగా వ్యవహరించిన సైబర్ నేరస్తుల సూచన మేరకు ఈ అకౌంట్లను ఆరుగురు వ్యక్తుల ద్వారా తెరిపించారు. వారంతా కూడా చిన్న జీతగాళ్లే. అనంతరం, సైబర్ నేరస్థుల సూచనల మేరకు ఈ ఆరు అకౌంట్లకు చెందిన ఖాతా నెంబర్లు, అవసరమైన పాస్‌బుక్‌ల జిరాక్స్‌లను పంపించారు. ఈ అకౌంట్ల సాయంతో గత 30 రోజుల్లో రూ.175 కోట్లను దారి మళ్లించారు. ఈ విషయమై సమాచారమందుకున్న సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు దర్యాప్తును ప్రారంభించగా.. ఈ ఆసక్తికరమైన అంశాలన్నీ బయటపడ్డాయి. ఇండోనేషియా, కంబోడియా, దుబారు కేంద్రాలుగా పని చేస్తున్న సైబర్ నేరస్థులు ఈ భారీ మోసానికి పాల్పడినట్టు దర్యాప్తులో వెల్లడైంది. దీంతో షంషీర్‌గంజ్ ఎస్బీఐ బ్రాంచ్‌లో ఆరు అకౌంట్లు తెరవటానికి కారకులైన సోయెబ్ తాఖీర్, మహ్మద్ బాజీర్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి అకౌంట్లు తెరవటానికి సూత్రదారులు ఎవరు? అనేది తేల్చి, వారిని పట్టుకోవటానికి దర్యాప్తును ముమ్మరం చేశామని షికా గోయెల్ తెలిపారు. ఈ ఖాతాలను తెరవటానికి గానూ వీరికి కమీషన్లను కూడా సైబర్ నేరస్తులు చెల్లించారనీ, దానికి ఆశపడే ఈ నేరానికి వారు పాల్పడ్డారని ఆమె చెప్పారు. కాగా, ఈ డబ్బంతా కూడా క్రిప్టో కరెన్సీ రూపంలో తరలిపోయినట్టు తాము గుర్తించామని ఆమె తెలిపారు.

# మహిళలపై నేరం.. క్షమించరాని పాపం

- దోషులను వదిలే ప్రసక్తే లేదు.. ఈ సందేశం పై నుంచి కింది వరకు వెళ్లాలి
- ప్రభుత్వాలు వస్తాయి పోతాయి.. కానీ మహిళల రక్షణ అందరి బాధ్యత
- స్వయం సహాయక బృందాలకు రూ.9 లక్షల కోట్లు సాయం చేశాం
- రాజకీయ నేపథ్యం లేని యువత రాజకీయాల్లోకి రావాలి
- 'మన్ కీ బాత్', 'లఖ్‌పతి దీదీ' కార్యక్రమాల్లో ప్రధాని
- తెలుగు భాష అద్భుతం.. తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు: మోదీ



న్యూఢిల్లీ : మహిళలపై జరుగుతున్న నేరాలు క్షమించరాని పాపాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దోషులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో యువ వైద్యురాలిపై హత్యాచారం, ముంబై సమీపాన బద్లాపూర్‌లో నాలుగేళ్ల చిన్నారులపై లైంగిక వేధింపుల ఉదంతాల నేపథ్యంలో ఆదివారం మహారాష్ట్రలోని జల్గావ్‌లో జరిగిన 'లఖ్‌పతి దీదీ సమ్మేళన్'లో ఆయన మాట్లాడారు. అలాగే ఆకాశవాణిలో 'మన్ కీ బాత్' 113వ సంచికలోనూ ప్రసంగించారు. 'దేశంలో తల్లులు, అక్కచెల్లెళ్ల రక్షణకు అధిక ప్రాధాన్యమివ్వాలి. నా ఎర్రకోట ప్రసంగంలో కూడా ఇదే అంశాన్ని ప్రస్తావించాను. మహిళలపై నేరాలు క్షమించరాని పాపాలని ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి చెబుతున్నాను. దోషులెవరైనా వదిలిపెట్టవద్దు. ఈ నేరాలను ప్రోత్సహించే వారిని కూడా విడిచిపెట్టకూడదు. ఈ సందేశం పై నుంచి కిందిస్థాయి వరకు వెళ్లాలి. ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ మహిళల జీవితాలు, గౌరవాన్ని కాపాడడం సమాజం, ప్రభుత్వం సహా మనందరిపై ఉన్న అతి పెద్ద బాధ్యత' అని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏర్పడిన ప్రభుత్వాల కంటే గత పదేళ్లలో తన ప్రభుత్వం మహిళల కోసం ఎంతో చేసిందన్నారు. 2014 వరకు స్వయం సహాయక సంఘాలకు కేవలం రూ.25 వేల కోట్ల రుణాలు మాత్రమే ఇచ్చారని, గత దశాబ్ద కాలంలో తన ప్రభుత్వం రూ.9 లక్షల కోట్లు ఇచ్చిందని తెలిపారు. జల్గావ్‌లో లక్షాధికారి సోదరీమణుల(లఖ్‌పతి దీదీ)తో ఆయన సంభాషించారు. 4.3 లక్షల సంఘాలకు చెందిన 48 లక్షల మంది సభ్యులకు రూ.2,500 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను విడుదల చేశారు. 'లఖ్‌పతి దీదీ స్కీం కేవలం మహిళల ఆర్థికాభివృద్ధికి మాత్రమే సంబంధించింది కాదు. ఇది భావితరాల సాధికారతకు సంబంధించింది. గత పదేళ్లలో కోటి మంది లక్షాధికారిణులను తయారుచేశాం. గత రెండు నెలల్లోనే 11 లక్షల మంది లక్షాధికారిణులు ఆవిర్భవించారు. త్వరలో మన దేశం మూడో అతిపెద్ద ఎకానమీగా అవతరించనుందని మీరు వినే ఉంటారు. ఇందులో మహిళలదే అతిపెద్ద పాత్ర. అందుకే మీ కొడుకుగా, సోదరుడిగా మీ జీవితాలను సుఖమయం చేయాలని సంకల్పించాను. ఏటికేడాదీ మీ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాం. కేంద్రం 3 కోట్ల కొత్త ఇళ్లు నిర్మించనుంది. అవన్నీ మహిళలకే కేటాయిస్తాం' అని మోదీ వివరించారు.

### సమష్టి కృషితో రాజకీయంగా ఎదగాలి

రాజకీయ నేపథ్యం లేని యువత సమష్టి కృషితో రాజకీయాల్లో ఎదగాలని మోదీ ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఇలాంటివారే ఎదిగారని.. వారి స్ఫూర్తితో 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ఉపక్రమించాలని 'మన్ కీ బాత్'లో పిలుపిచ్చారు. 'కుటుంబ రాజకీయాలు కొత్త టాలెంట్‌ను అణగదొక్కుతున్నాయని కొందరు యువత నాకు తెలియజేశారు. చాలా మంది రాజకీయాల్లోకి రావడానికి ఆసక్తిగా ఉన్నారు. సరైన అవకాశం, మార్గనిర్దేశం కోసం వారు ఎదురుచూస్తున్నారు. తమకు ఆసక్తి ఉన్నప్పటికీ.. తాత తండ్రుల నుంచి రాజకీయ వారసత్వం లేనందున రాలేకపోతున్నామని పలువురు లేఖల్లో తెలిపారు. వీరంతా సమష్టి కృషితో కచ్చితంగా రాజకీయాల్లో రాణించగలరు' అని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐఐటీ-మద్రాసలో చదివి.. 'గెలాక్సీఐ' అంతరిక్ష స్టార్టప్ ఏర్పాటు చేసిన యువ పారిశ్రామికవేత్తలతో ఆయన సంభాషించారు. హూలాక్ గిబ్బన్స్ (వానర జాతి)తో అసోంలోని బరేకురి గ్రామానికి చెందిన మోరన్ తెగవారికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'గిబ్బన్స్‌కు అరటిపండ్లు అంటే ఇష్టమని వారు తమ చేలో అరటి సాగు చేస్తున్నారు. తమ కుటుంబ సభ్యులు పుట్టినా, చనిపోయినా నిర్వహించే కార్యక్రమాలను ఈ వానరాల విషయంలోనూ చేస్తున్నారు. వాటికి పేర్లు కూడా పెడుతున్నారు. ఇటీవల... కనిపించని విద్యుత్ తీగల కారణంగా ఈ కోతులు ఇబ్బందిపడ్డాయి. ఈ విషయాన్ని గ్రామస్థులు ప్రభుత్వానికి తెలియజేయడంతో సత్వరమే ఆ సమస్యను పరిష్కరించాం" అని మోదీ చెప్పారు.

### కోల్‌కతా ఘటనపై 'బార్' తీర్మానం పేలవం

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
26-08-2024

2

## ఘనంగా ఎంపీ అరవింద్ జన్మదిన వేడుకలు






### రక్తదాన శిబిరం నిర్వహించిన బీజేపీ శ్రేణులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపి ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను ఆదివారం భారతీయ జనతా పార్టీ ఎడపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఎంపి ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్ ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయం ఆలయంలో నాయకులు,పార్టీ కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి, నర్సాపూర్ దివ్య సంజీవని హనుమాన్ మందిరం వద్ద అర్చన కార్యక్రమం అనంతరం ప్రతి గ్రామంలో బిజెపి గ్రామశాఖల ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పిహెచ్సిలో రోగులకు పండ్లను అందజేశారు. ఎడపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు బకెట్లు, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి అలాగే ఎంపీ అరవింద్ జన్మదినం సందర్బంగా మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం శివాజి విగ్రహం వద్ద కేకుకట్ చేశారు. ఈ సంధర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోహన్ రెడ్డి మండల అధ్యక్షుడు కోలా ఇంద్రకరణ్ లు మాట్లాడుతూ... నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ కేంద్రం నుండి నిధులు మంజూరు చేయించి బోధన్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటు పడుతు న్నారని అన్నారు. అలాగే ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేద పిల్లలకు వైద్య సేవలు అందించి ఎంతోమందికి చేయూత ఇస్తున్నారని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందుతున్న ఎంపి అరవింద్ మరెన్నో పుట్టిన రోజులు జరుపుకొని ఇంకా ఉన్నత పదవులు అధిరోహిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్,బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, ఎడపల్లి మండల అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్, బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రామచందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్,బోధన్ బీజేవైఎం కోకన్వీనర్ సూరకిరణ్,ఎడపల్లి మండల ప్రధాన కార్యదర్శి చిక్కెల సృజన్, చైతన్య, మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు వెంకటేష్,విజయ్,బిజెపి సోషల్ మీడియా ఇంచార్జి ప్రేమ్,రాకేష్ గౌడ్,సాయి,భూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జ్ లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడో కల్లు సొసైటీ అక్రమలపై బహిరంగ చర్చకు సిద్ధమా

- స్వామి గౌడే స్థానికేతారుడు
- 2022 వరకు భీంగల్ మండలంలో ఉపాధి హామీ కార్డు
- కార్మికులకు నెలకు రూ.4వేల వేతనం
- ఆ ముగ్గురికి రూ.2లక్షల వేతనమా..?
- సబ్యులకు 5 నెలలు అయినా అందని వేతనం
- సొసైటీ నుంచే కారు డ్రైవర్లకూ వేతనమా..?
- ఆధార్‌లతో సహా నిరూపణ చేసిన గౌడ సంఘం నాయకులు
- పోరాడిన వారికి కాకుండా కుటుంబ సభ్యులకు కార్మికులుగా అవకాశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని భవానీ గీతా పారిశ్రామిక సహకార సంఘం సొసైటీలో జరిగిన జరుగుతున్న అక్రమాలపై బహిరంగంగా చర్చించడాని సిద్ధమేనా అని గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 3వ కల్లు సొసైటీకి చెందిన గౌడ కులస్తులతో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మూడవ కల్లు సొసైటీలో గీతా కార్మికుల పొట్టను కొట్టి సంఘం బై లాను తుంగలకు తొక్కేసి స్వామి గౌడ్ కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించడం జరిగిందని ఆరోపించారు. హైదరాబాదులో నాలుగు కోట్ల రూపాయల విల్లాను, నిజామాబాద్ లో కోటి రూపాయలతో ఇల్లును, మూడు కార్లను కొనుగోలు చేశారని అన్నారు. అదేవిధంగా డిపో యజమానులుగా చలామణి అవుతున్న మరో ఇద్దరు వ్యక్తులు కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి సంపాదించారని ప్రశ్నించారు. ఈ ముగ్గురు మాత్రం నెలకు తలా 2 లక్షల వేతనం తీసుకుంటు కార్మికులకు కేవలం రూ. 4వేలు, సబ్యులకు నెలకు రూ. 1000 ఇస్తున్నారని, ఐదు నెలల నుంచి సబ్యులకు ఆ వేయి రూపాయలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. సొసైటీ బైలా ప్రకారం వచ్చిన లాభాలను 15% వాటాను కార్మికులకు పంచాలని, 25% లాభాలను గీత కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించాలని, సొసైటీ పేరు మీద ఆస్తులు కూడా కట్టాలని, సొసైటీ పేరు మీద ఒక్క గజం భూమి కూడా ఒక్క రూపాయి బ్యాంక్ బ్యాలెన్స్ కూడా లేకుండా చేసి వచ్చిన లాభాలు అంతా కూడా ఈ ముగ్గురే పంచుకున్నారని ఆరోపించారు. నగరంలోని మొదటి, రెండవ సొసైటీలో సభ్యత్వం లేని గౌడ కులస్తులను గీత కార్మికుల కోసం గత ప్రభుత్వం మూడవ కల్లు సొసైటీకి అనుమతులు ఇచ్చారని, అనుమతులు వచ్చిన తర్వాత సొసైటీ కోసం పోరాడిన వ్యక్తులకు కాకుండా స్థానికేతరులైన స్వామిగౌడ్ తన బంధు బలగంతో నింపడం జరిగిందన్నారు. వారికి సంబంధించిన ఆధారాలను మీడియా సమక్షంలో చూపించారని తెలిపారు. ఈ ఆధారాలు తప్పయితే బహిరంగంగా చర్చించడానికి తాను సిద్ధమేనని, నా ఆరోపణలు తప్పని నిరూపిస్తే ముక్కునేలకు రాస్తానని అన్నారు. ఇతర జిల్లా వారికి ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు, ఉపాధి హామీ కార్డులు, పెన్షన్ కార్డులు కలిగిన వ్యక్తుల వివరాలను అన్ని కూడా మీడియా సమక్షంలో ప్రదర్శిస్తున్నామని చూపించారు. ఇంత జరిగినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, మామూళ్ల మత్తులో కూరుకుపోయి ఉన్నారని, వారి పై కూడా రాష్ట్రస్థాయి అధికారులకు సైతం ఫిర్యాదు చేయడానికి వెనుకాడబోమని, స్థానికులకు గీతా కార్మికులుగా అవకాశం కల్పించాలని, సొసైటీలో స్థిర నివాసం ఉన్న గౌడ కులస్తులకు సభ్యత్వం కల్పించాలని, అంతవరకూ పోరాటం ఇదేవిధంగా కొనసాగుతుందని అన్నారు. నెల రోజులుగా అక్రమ ఆధార్ కార్డులపై జిల్లా కలెక్టర్ కు, పోలీస్ కమిషనర్ కు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశామని, ఇంతవరకు విచారణ మాత్రం ముందుకు సాగడం లేదని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ ఆధార్ కార్డుల మార్ఫింగ్ పై కేంద్ర హోంశాఖకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా సైతం ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా సొసైటీ లాభాలపై చేస్తున్న ఆడిట్ రిపోర్ట్ సైతం బయట పెట్టనున్నామని అన్నారు. చీఫ్ ప్రమోటర్ అక్రమ ఆస్తులపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. తక్షణమే నూతన కార్మికులను తీసుకోవాలని, కుల బహిష్కరణ చేసిన రాజగోపాల్ గౌడ్ ను ఆయన కల్లు దుకాణం ఆయనకు ఇచ్చి కులం లోకి తీసుకోవాలని సిరిగాధ స్వామి గౌడ్ కులంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు రాజగోపాల్ గౌడ్, సిరిగాథ స్వామి గౌడ్, బాబా గౌడ్, అశోక్ రాజ్ గౌడ్, అఖిల్ గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లో రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

బోధన్ పట్టణం ఆచంపల్లిలో గల ఆచార్య విద్యాలయంలో ఆదివారం రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం అధ్యక్షులుగా జి లక్ష్మారెడ్డి, ఉపాధ్య క్షులు గా జి గంగారెడ్డి, పేరం నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి, సహ కార్యదర్శులుగా పీవీ రెడ్డి, నరేందర్ రెడ్డి, కోశాధికారిగా వెంకటరామిరెడ్డి ,కార్యవర్గ సభ్యులుగా కరణ్ రెడ్డి, శ్రీని వా స్ రెడ్డి, నాగిరెడ్డి ,మొక్కల్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి ,సలహాదారులుగా న్యాయవాదులు గోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డి, నాగిరెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ త్వరలో బోధన్ డివిజన్లోని అన్ని మండలాలలో సంక్షేమ సంఘం కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. నూతన కమిటీ ప్రతినిధులతో కలిసి బోధన్ శాసనసభ్యులు మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కూడా రెడ్డి సంక్షేమ సంఘం జీవోను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. రెడ్డి సంఘంలోని నిరుపేదలకు విద్యా, వైద్యం అందించే విధంగా పని చేస్తామన్నారు.

## బోనాల పండుగలు

### తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతికలు..



**లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ**

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్

తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ప్రాంగణంలో హైకోర్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి హైకోర్టు గౌరవనాయమూర్తి జస్టిస్ నంద మరియు బారాసోసియేషన్ అధ్యక్షులు ఏ రవీందర్ రెడ్డి పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ పోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండుగకు ఎంతో ఘన చరిత్ర ఉన్నది. అందులో ప్రధానంగా తెలంగాణలోనే అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టు ప్రాంగణంలో బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం అందులో నేను పాల్గొనడం అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం చాలా సంతోషకరం బోనం రాకేష్ తన యొక్క విన్యాసాలతో పోతరాజుల నృత్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం చాలా సంతోషకరం అని తెలియజేశారు ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు ప్రజలందరికీ కూడా అమ్మవారి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీకాంత్ యాదవ్ శ్రీనివాస్ కురుమ ఓం ప్రకాష్ యాదవ్ జనార్దన్ గౌడ్ మల్లేష్ రాకేష్ అనేకమంది న్యాయవాద సోదరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా మల్లారం గుట్టకు కల్దుర్కి గ్రామస్తులు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కల్దుర్కి గ్రామస్తులు కాలినడకన మల్లారం గుట్ట ఆశ్రమానికి బయలు దేరారు. శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామం నుండి పెద్ద ఎత్తున భక్తులు భజనలు, కీర్తనలు చేస్తూ కాలి నడకన బోధన్ మీదుగా మొస్రా మండలంలోని మల్లారం గుట్టకు బయలుదేరారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున భక్తులు పాదయాత్రగా మల్లారం గుట్టకు వెళ్లడం ఆనవాయితీ కొనసాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## బాన్సువాడ అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో నేడు ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అయ్యప్ప ఆలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఆ దేవాది దేవుడు శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు ,సాయంత్రం ఉట్టికొట్టడం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం ఐదు గంటల నుండి చిన్నపిల్లల కృష్ణుని వేషాధారణతో డాన్స్ ప్రోగ్రా మ్స్ చేయడం జరుగుతుంది. డాన్స్ ప్రోగ్రామ్స్ లో ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజులు ఇవ్వబ డుతుంది. అయ్యప్ప ఆలయం ముందర డీజే సాంగ్స్ తో అయ్యప్ప గురు స్వాములు, అమ్మ స్వాములు భక్తులు కృష్ణుని జన్మదిన వేడుకల్లో డీజే పాటలతో డ్యాన్సులు ఉట్టి కొట్టడం జరుగు తుంది. అందుకని పెద్ద ఎత్తున భక్తులు రాగలరని అయ్యప్ప ఆలయ కమిటీ తరఫునకో రుతున్నాం. సాయంత్రము అల్పాహార దాత మయూరి లక్ష్మణ్ సెట్, అలాగే స్వీట్ దాతగా బాలా జీ మిఠాయి బండారు నివాస్ హెూటల్ లడ్డు, బూంది, జిలేబి దాతగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులుపెద్ద ఎత్తునపాల్గొని ఆ శ్రీకృష్ణుని దివ్య ఆశీస్సులు పొందగలరని విజ్ఞప్తి చేస్తున్నట్టు బాన్సువాడ అయ్యప్ప కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి గురుస్వామి పేర్కొన్నారు.

## మామిడాల మోహన్‌కు '2024 ఎడ్యుకేషన్ ఐకాన్' అవార్డు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జామాబాద్ పట్టణంలోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్ నిర్వాహకులు మామిడాల మోహన్ కు 2024 సంవత్సరానికి ఎడ్యుకేషన్ ఐకాన్ అవార్డు లభించింది. యూనివర్సల్ మెంటార్స్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ద్వారా విద్యా విషయంలో తాను చేస్తున్న సేవలు గాను ఉత్తమ మార్గదర్శకుడిగా హైదరాబాద్ లోని పార్క్ హెూటల్ లో జరిగిన "ఎడ్యు లీడర్స్ సమ్మిట్ అండ్ అవార్డ్స్" ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డ్ ప్రధానం చేశారు. 2023 - 24 సంవత్సరానికి గాను ఆయన విద్యారంగానికి అందించిన సేవలను దృష్టిలో ఉంచుకొని ఈ అవార్డు ప్రధానం చేశారు. యూనివర్సల్ మెంటార్స్ అసోసియేషన్ సీఈవో సందీప్ గులాటి, కో ఫౌండర్ ఆశు తోష్ దూబె ఆధ్వర్యంలో, ఇరు తెలుగు రాష్ట్రాల తో పాటు బెంగుళూరు, మహారాష్ట్రలో నుంచి ఎంపికైన కరస్పాండెంట్స్ సుమారు 250 మందికి ఈ వేదిక మీద సన్మానం జరిగింది. "ఎడ్యులీడర్స్ సమ్మిట్ అండ్ అవార్డ్స్" పేరున నిర్వహించిన ఈ సమావేశం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్తలు, సమాజంలో విద్యా వ్యవస్థ ఎలా ఉండాలి, చిన్నారుల మానసిక వికాసాన్ని ఎలా కలగజేయాలి అనే విషయం పై విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త గోపాల్ రెడ్డి, నిజామాబాద్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు నిత్యానంద్, రాష్ట్ర నాయకులు సుందర్, కాంతి గంగారెడ్డి, నిజామాబాద్ పట్టణ అధ్యక్షుడు ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజ్జాల్వాడిలో ఘనంగా సాహిత్య రత్న లోక్ షహీర్ బహు సాటే 104జయంతి ఉత్సవా వేడుకలు



### ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రు సేగం భూమయ్య మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ మండలం బిజ్జాల్వాడి గ్రామంలో ఆదివారం సాహిత్య రత్న లోక్ షహీర్ అన్నా బహు సాటే 104 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు భూమయ్య మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భూమయ్య మాట్లాడుతూఅన్నగారిన వర్గాల సాహితీ చైతన్య దీప్తి మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాఅటెగవ్ గ్రామం లో 1920 ఆగస్టు 1న జన్మించారు. మాతంగికులానికి చెందినా ఆయన చిన్న అప్పటినుండీ వివక్షకు గురయ్యారు. మహారాష్ట్ర సమాజంలో మాతంగి కులనికి చెందిన వారని అంటరాని వారని, పేదరికం అంటరానితనంతో బాల్యంలోనే ఎన్నో కష్టాలు పడిన అన్న బాహు సాట్టే సంఘ సంస్కర్తగా తన గలాన్ని వినిపించారు. అన్నగారిన జాతుల కోసం సబ్బదయంతో ఎన్నో రచనలు చేశారు. సాంఘిక సంస్కర్తగా, రచయితగా, కార్మిక పక్షపాతిగా, గాయకుడిగా, ఉద్యమకారుడుగా, అనేక పోరాటం చేశారు. బార్కిస్ట్ కమ్యూనిజం ,అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రభావితం అయ్యారు. అన్న బాహుసా ట్టే రాసిన 35నవలలు అభ్యుదయ భావజాలంతోజానపద సామాజిక మాతంగి కులానికి చెందినా అన్నా బహు సాట్టే తమాషా పేరుతో అనేక ప్రదాచనలు ప్రజా వ్యతి రేఖ పోరాటాలు ఎప్పటి కప్పుడు ఎండ కటే వారు 1940నుండీ 1950వరకూ ఎన్నో ఉ ద్యమాలోక్రియా శీలక పాత్రా పోచరూ రైతూ కూలీలు కర్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడారు బడుగు బలహీనవర్గాలకు యే అజది జుట్టి హై దేశ్ కి జనతా భూకీ హై అన్ని నిలదీశారు. రష్యా ను అమితంగా ఆకట్టుకుంది. అన్నా బహు సాటే ను ఎంతో గౌరవించింది కొన్ని నెలలుపాటు రష్యా ప్రజలు స్వరించుకుంటున్నారు. రష్యా ప్రధాని వారిని సన్మానించారు. ఇంత పెద్ద సంఘసంస్కర్త, కవి, గొప్ప నాయకున్ని జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుసేగంభూమయ్య , మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి ,హనుమంతు , పవన్, నవనథ్ అవినాష్ ,హన్మంత్, మారుతి, గంగారాం, అనిల్ , గ్రామస్తులపాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-08-24)MAA_times of varha main (13-2).qxd 8/26/2024 6:18 AM Page 3



# అప్పుడు బిఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ మోసం చేస్తుంది..



**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పి అప్పుడు బిఆర్ఎస్ పార్టీ మోసం చేసి రైతులకు మొండిచేయి చూపిందని, ఇప్పుడు 2లక్షల రుణమాఫీ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసేందుకు చూస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గతం లో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి గద్దెనెక్కిందని, అధికారంలోకి వచ్చిన తరువాత విడతల్లో రుణమాఫీ అంటూ వడ్డీలు కూడా మాఫీ కాలేని పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేకోవలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని, మూడు విడతల్లో 2లక్షల వరకు రుణమాఫీ అంటూ చెప్పి ఎక్కువ శాతం రైతుల కు లక్ష లోపు రుణాలు కూడా మాఫీ చేయలేదని విమర్శిం చారు. బ్యాంకుల ముందు, సొసైటీల ముందు రైతులు రుణ మాఫీ కాలేదంటూ గగ్గోలు పెడుతున్నారన్నారు. జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగాని,నాయకులు గాని ఈవిషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అర్హత ఉన్న ప్రతీ రైతుకు రుణమాఫీ జరిగేటట్లు చేయాలన్నారు. బ్యాంకుల్లో గానీ, సొసైటీలో గానీ రుణాలు తీసుకొన్న రైతుల సమాచారం మీ దగ్గర లేదా అని ప్రశ్నించారు. అలాంటి పరిస్థితి ఉంటే ఓఆడిటింగ్ డిపార్ట్మెంట్ ను ఏర్పాటు చేసుకొని అర్హత ఉన్న రైతుల సమాచారం సేకరించాలని సూచించారు. బిఅరెస్ పై కాంగ్రెస్,పై బిఅరెస్ ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని, గతంలో బిఅరెస్ లక్షకు మోసం చేస్తే ఇప్పుడు కాంగ్రెస్2లక్షల రుణమాఫీ పోటీపడి మోసం చేస్తుందని ఎద్దేవాచేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటివరకు రైతు భరోసా మంజూరు కాలేదన్నారు. రైతులందరు రోడ్లెక్కే పరిస్థితి నెలకొందని,వెంటనే అర్హత ఉన్న ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని లేనియెడల రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ శ్రీధర్, బీజేపీ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, బిజెవైయం కో కన్వీనర్ సూరకిరణ్, నాయకులు సృజన్, రామచందర్, మల్లెపూల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## బీజేపీ కార్యకర్త కుటుంబనికి ఆర్థిక సాయం



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయపూర్ మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ఐతరాజు శంకరయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో బీజేపీ గ్రామ నాయకులు కార్యకర్తలు మృతిదేహానికి పూలమాలలు వేసి నివాళీలు అర్పించి వారి కుమారునికి బీజేపీ గ్రామశాఖ తరుపున 10000/- పదివేల రూపాయలు ఆర్థిక సాయం చెయ్యడం జరిగింది, ముందు ముందు ఏ ఆపద వొచ్చిన ఎల్లవేళలా మేము అండగా ఉంటాము, ఊర్లో ఎవరికీ ఏ ఆపద వొచ్చిన పార్టీలతో సంబంధం లేకుండా బీజేపీ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమం లో పుట్టపాక బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరంలోని దుబ్బలో గల శ్రీఅరబిందో హైస్కూల్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అరబిందో హైస్కూల్ ప్రిన్సిపాల్ సంధ్యా లింగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చిలుకూరి లక్ష్మమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి.ఈ కార్యక్రమంలో రుద్ర భాస్కర్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,సూరపల్లి వెంకటేష్, చిలుకూరి శీను, మారగోని శంకర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీకి రూ.50వేల విరాళం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీకి 50 వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఆదివారం పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం ప్రాంగణంలో సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ కు 50వేల నగదును గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు గ్రామాభివృద్ధి కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాగరెడ్డి, కార్యదర్శి సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు రుద్ర సత్యనారాయణ, కోశాధికారి వెంకటి, బీర్కూర్ శంకర్, పిట్ల సత్యం, పూజారి లింగం, గుంత గంగాధర్, శంకర్ రెడ్డి, రాములు యాదవ్, జాకారం కిరణ్, తదితరులు ఉన్నారు.

## స్వగ్రామం చేరిన మృతదేహం.. సంప్రదాయ ప్రకారం అంతక్రియలు

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండల కేంద్రానికి చెందిన ఆజాం అనే 54 సంవత్సరాల వ్యక్తి బతుకు దెరువుకోసం 20 సంవత్సరాల క్రితం సౌదీ దేశానికి వెళ్లారు.ఆయన ఆరోగ్యం బాగా లేక స్వగ్రామానికి వచ్చి,చికిత్స తీసుకున్నారు. ఆరోగ్యం కుదుటపడగానే మృతుడు ఉద్యోగం చేస్తున్న కంపెనీ పిలుపు మేరకు 2024 జులైలో సౌది దేశానికి వెళ్లారు. అయితే 11-08-2014 ఆదివారం అజామ్‌కు గుండె నొప్పిరాగానే, చికిత్స నిమిత్తం హుటాహుటిన ఆసుపత్రికి తలించారని, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కూటింబికులకు సమాచారం అందింది. ఆదివారం 25 -08= 2024 స్వగ్రామానికి (మాక్లూర్) మృతదేహం చేరడంతో, కుటుంబ సభ్యుల రోధనాలుమిన్నంటాయి. కుటుంబ సభ్యులు, బంధువులతో,గ్రామస్తులతో కలిసి,ముస్లీమ్ సంప్రదాయప్రకారంగ,అంతక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య ముగ్గురు కుమారులు ఓకూతురు ఉ న్నారు.పెద్దకుమారునికి కూతురుకి పెండ్లి కాగ,ఇద్దరు కూ మారులకు పెండ్లి కావలసిన ఉన్నది.

# బాగా చదవండి లక్ష రూపాయలు బహుమతిగా పొందండి

**ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్న ఆలివ్ స్వీట్స్ అధినేత దొర రాజుని అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు 10/10 మార్కులు వస్తే లక్ష రూపాయల బహుమానం అందజేస్తామన్న ఆలివ్ స్వీట్స్ అధినేత దొరరాజు కూకట్పల్లి నియోజకవర్గం లోని 14 పాఠశాలలకు సంబంధించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులతో ఆదివారం హోటల్ తబలాలో వారిని సన్మానించి నగదు అందించారు... ఈ సందర్భంగా, మిషన్ 10/10 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు పట్టుదల కృషితో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చు అని.. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహం అందిస్తూ ముందుకు నడిపిస్తున్న ఆలివ్ స్వీట్స్ అధినేత దొర రాజుని ఎమ్మెల్యే కృష్ణారావు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే విద్యార్థులకు ఏం ఇబ్బందులు ఉన్న అండగా నిలబడితా అని అన్నారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.. అదేవిధంగా ఆలివ్ స్వీట్స్ అధినేత దొర రాజు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు నా తరఫున ఎవరైతే 10/10 సాధిస్తారో వారికి లక్ష రూపాయలు ఇస్తామని గతంలోనే చెప్పామని ఈ పరంపర ఎప్పటికీ కొనసాగుతుందని వివరించారు.. ఈ విద్యా సంవత్సరంలో అత్యధికంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు.. ఒక లక్ష అరవై వేల రూపాయలు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమం లో డిఇఓ విజయకుమారి, ఏంఇఓ హరీష్ చంద్ర,14 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు హర్షనీయం



**గరుగల్ల బాల్ రాజ్ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు**

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ మండలంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పైడిమల్, హనుమాజీపేట్, సంగజిపేట్, కోనాపూర్, కాదులాపూర్, గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరం నిర్వహిస్తూ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం చేస్తూ, ఎమ్మార్పీఎస్ నినాదాలు చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు గరుగల్ల బాల్ రాజ్ మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ పై భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ పై తుదితీర్పునిస్తూరాష్ట్రప్రభుత్వాలు ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాది నేతృత్వంలో 1994 నుండి 2024 వరకు ఉద్యమాన్ని అనేక ఒడిదుడుకులు, అవమానాలు, నిందలు, ఆరోపణలు, వెన్నుపోటులను ఎదుర్కొని ఇ దేశ చరిత్రలో సుదీర్ఘంగా సామాజిక ఉద్యమముగా 30 ఏళ్ల నుండి బలమైన పట్టుదలతో లక్ష్యం వైపు ప్రయాణం చేస్తూ సమర్థవంతమైన నాయకత్వం కలిగిన మాదిగల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ నిరంతరం జాతి కొరకు పోరాటాన్ని ముందుకు నడిపి ఆయన కృషి ఫలితం ఈరోజు సుప్రీంకోర్టు చరితాత్మక తీర్పు ఇవ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహకరించిన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా భారతదేశంలో మొట్టమొదటిగా వర్గీకరణ చేస్తున్నందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు, అలాగే రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ఏ బి సి డి వర్గీకరణ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో హనుమాజీపేట్ శ్రీనివాస్, పైడిమల్ కాశీరాం, బోర్లం సాయిలు, రమేష్ ,కాదులాపూర్ గోవింద్, కోనాపూర్ కాశిరాం, నడిపి గంగారాం, రవి, మరాటి గంగుబాలు, సామిల రవి, సాయిలు, బండారి కాశీరాం, మోహన్, నల్లల్ల సాయిలు, గంధం గంగారాం, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ ఏఎస్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బీపీ మండల్ జయంతిని పురస్కరించుకొని ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలో గలా బిసి బాలికల వసతి గృహం లో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ బిపి మండల్ వెనుకబడిన తరగతులు (బీసీలకు) రిజర్వేషన్లు సాధించే కమిషన్ చైర్మన్‌గా ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు.మండల్ కృషితోనే బీసీలకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందని, ఆయన బిసి రిజర్వేషన్లకు అధ్యుడని, బిసి లకు విద్య,ఉద్యోగాలు ,రాజకీయాలలో రిజర్వేషన్లు కావాలని నిరంతరం కృషి చేసారు. బిసి హక్కుల కోసం, అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లే క్రమంలో తన పదవులను బీహార్ ముఖ్యమంత్రి పదవిని వదులుకున్న మహానీయుడని, బిసి సామాజిక వర్గ సమాజం ఆయనను ఆదర్శంగా తీసుకుని, బిసిలు అందరూ ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా. ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు కుమ్మరి సాయి కుమార్,రమేష్, తదితరులు ,పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ అరవింద్ పుట్టినరోజు వేడుకలు

- ఘనంగా ఎంపీ అరవింద్ పుట్టినరోజు వేడుకలు
- ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్
- అరవింద్ 48వ పుట్టినరోజు సందర్భంగా 48 మందికి ప్రధానమంత్రి సురక్ష యోజన భీమా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యదల నరేష్ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ హాజరయ్యారు. నగరంలోని 5వ డివిజన్ పరిధిలోని బోర్గాం (పి) గ్రామ పంచాయతీ వద్ద నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ పటేల్ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ లో ఎంతో మంది పసిపిల్లల ప్రాణాలను కాపాడుతున్న ప్రాణ దాత ధర్మపురి అరవింద్ అని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ 48వ పుట్టినరోజు సందర్భంగా 48 మందికి ప్రధాన మంత్రి సురక్ష యోజన భీమా చేయించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదల నరేష్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం యాదల నరేష్ మాట్లాడుతూ ఎంతో మంది పసిపిల్లల ప్రాణాలను కాపాడుతున్న ధర్మపురి అరవింద్ పుట్టినరోజు సందర్భంగా 48 మందికి 5 సంవత్సరాల భీమా చేయించడం అనేది ఒక రామ కార్యంలో ఉడుత భక్తిలాగ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు. అనంతరం నిజామాబాద్ నగరంలో 5వ డివిజన్ పరిదిలో జరిగిన మన్ కి బాత్ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ పాల్గొన్నారు. మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు జరుగుతున్న కార్యక్రమం మాలాంటి ఎంతోమందికి ఆదర్శం అని దినేష్ పటేల్ అన్నారు. అదేవిధంగా యువత భారత ప్రధాని నరేంద్ర మోడీ సూచించిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదాల నరేష్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, నిజామాబాద్ కార్పొరేషన్ మండల అధ్యక్షుడు జంగిటి ఆనంద్ కుమార్, ఇండల్వాయి మండల అధ్యక్షుడు రాజన్న, జిల్లా నాయకులు సతీష్ రెడ్డి, స్థానిక సీనియర్ నాయకులు తోట శాస్త్రి, శివ శంకర్, భాస్కర్, సుమో గంగాధర్, రాజేష్, రామకృష్ణ, సుదర్శన్ గౌడ్, స్థానిక యువత పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
26-08-2024


## కామారెడ్డి లో మే రు సంఘం జిల్లా సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

మే రు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం. ఆదివారం రోజున మేరు సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సరి కొండ నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమవేశంలో మండల కేంద్రంలో గల గ్రామాలలలో ఉన్నటువంటి మేరు కులస్తుల కుల గణన చేసి జిల్లా కమిటీకి ఇవ్వాలనీ మండలాల నుండి వచ్చిన అధ్యక్ష కార్యదర్శుల ను కోరారు.దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే గత ప్రభుత్వాలు రాష్ట్రంలో ఉన్న మేరు కులస్తుల కేవలం లక్ష లోపే ఉందని అంటున్నారు . గ్రామాల నుండి వచ్చిన మేరు కుల గ్రామాల నుండి వచ్చిన కుల గణన చేసి ఇచ్చినట్లయితే రాష్ట కమిటీ కి మనం పంపితే రాష్ట్ర కమిటీ ప్రభత్వానికి పంపుతారని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా కార్యవర్గ సమావేశం మండల పరిధిలో ఏర్పాటు చేయాలని, అధ్యక్ష కార్యదర్శులను కోరారు. మేరు సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రాచర్ల రమేష్ మేరు. రాష్ట్ర అడ హాక్ కమిటీ సభ్యులు రుద్రంగి రమేష్ మేరు. జిల్లా ఉపాధ్యక్షులు సిరంకోటి మహేష్ మేరు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టూరి రఘునాథ్ మే రు. జిల్లా కోశాధికారి రాచర్ల సంతోష్ మేరు. ఆయా మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని శ్రీరామ కాలనీలో గల శ్రీరామ ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు మధుసూదన్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య కళ్యాణం జరిగింది. కళ్యాణం గురించి, తాళి గురించి, శివపార్వతుల గొప్పతనం గురించి, ఆలయ అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ ఆలయ కమిటీ ప్రతినిధులు దేవి కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బార్ అసోసియేషన్ బాన్సువాడ అధ్యక్షుడు ఎల్ .ఎన్. మూర్తి, భక్తులు కంకణాల అరవింద్ కుమార్ గుప్తా, పిన్నూరి మల్లికార్జునరావు, భక్తులు, హిందూ బంధువులు, కాలనీవాసులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.


## ఏఎంసీ ప్రమాణ స్వీకారానికి పోచారం, కాసుల రాక

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి ఉమ్మడి మండలం మార్కెట్ కమిటీ నూతన పాలక కార్యవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షట్కర్, వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి హాజరైతునట్లు మాజీ సర్పంచ్ ఏ జాజ్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నూతన పాలక కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆయా మండలాల మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, సహకార సంఘం అధ్యక్షులు, ఉమ్మడి మండలాల గ్రామం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అందరు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాధితునికి ఎల్ ఓ సి అందచేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని శివాజీ నగర్ ప్రాంతానికి చెందిన ఆర్. మోహన్ కు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాద్ సూర్యనారాయణ గుప్తా ఎల్ఓసిని అందజేశారు. గత కొంత కాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ చికిత్స నిమిత్తం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ను సంప్రదించగా వెంటనే హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో మాట్లాడి సీఎం స్వానిధికి లేక సిపారస్ చేశారు. వెంటనే స్పందించిన అధికారులు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ లేఖకు స్పందించి 2,50,000/ వేల రూపాయల ఎల్ఓసి కాపీ పంపించారు. ఆ కాపీ ని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా మోహన్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు ప్రజలకు ఏ అవసరం వచ్చినా తక్షణమే స్పందించి ఆదుకుంటాను అని తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ ఘనంగా జయంతి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

బిపి మండల్ నేతృత్వంలోని కమిటీ అందించిన నివేదిక ఆధారంగానే దేశంలో బిసి లకు రిజర్వేషన్లు అమలు పరచడం జరుగుతుందని, బిసి రిజర్వేషన్ల పితామహుడు బిందెశ్వర ప్రసాద్ మండల్ (బిపి మండల్) అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు కొండిళ్ల శ్రీనివాస్ తెలిపారు. సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిపి మండల్ 106వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా బిపి మండల్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, బిపి మండల్ నివేదిక ఆధారంగానే బీసీలకు రిజర్వేషన్లు అమలు అవుతూ, విద్యా ఉద్యోగాలు కొనసాగుతున్నారని తెలిపారు. ఆయన విద్య ఉద్యోగాల తో పాటు 40 ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు ఉంచారని తెలిపారు. వాటిలో ప్రధానంగా చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, బిసి జనాభా ప్రాతిపదికన బీసీల రిజర్వేషన్ల శాతం పెంచుతూ, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అవకాశం కల్పించాలని సూచించారన్నారు. అయినప్పటికీ బీపి మండల్ సూచించిన ప్రతిపాదనలను పాలక ప్రభుత్వాలు పక్కన పెట్టాయని ఆరోపించారు. ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు స్పందించి, బీపి మండల్ కమిటీ ప్రతిపాదనలు అమలు చేయాలని, చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి, అమలు చేయాలని, బీసీ జనగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ ఉపాధ్యక్షుడు జాడ క్రాంతి కుమార్, కార్యదర్శి ఎం సత్యనారాయణ, పోలు సంపత్, మీడియా ఇంచార్జ్ ఎండి హుస్సేన్, కార్యవర్గ సభ్యులు ఎండి ఖాసీం, గట్ల సారంగపాణి, యోగానంద్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కృష్ణాష్టమి వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ నగరంలోని ఫ్యూచర్ లైన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుని, గోపికల వేశాధారణతో అలరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రియాంక, స్వప్న మాట్లాడుతూ విద్యార్థులకు సంసృతి, సంప్రదాయం గురించి తెలుపుతు ప్రతి సంవత్సరం ఈ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా విద్యార్థులతో ఉట్టి కోట్టి పుట్టించే పోటీని నిర్వహించారు. ఈ పొడిలో చిన్నారి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లత, సుమలత, శ్రీ లత, గౌతమి, జమున పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మండల నూతన కార్యవర్గం ఏర్పాటు

### అధ్యక్ష కార్యదర్శులుగా సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని రెంజల్ మండలం పిఆర్టియు మండల నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. మండల అధ్యక్షుడుగా టి. సోమలింగం గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రెంజల్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పిఆర్టియు సర్వ సభ సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్టియు ముందుంటుందని, ముఖ్యంగా మండలంలోని ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు పిఆర్టియు అధ్యక్షుడు సోమలింగం ఎంతో కృషి చేశారని పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి అన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శిగా కిషోర్ కుమార్, ఉపాధ్యక్షులుగా తాహెర్, మహిళా ఉపాధ్యక్షురాలుగా అపర్ణ, జాయింట్ సెక్రటరీగా శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీగా మహిళ రాజశ్రీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు గౌరవ అధ్యక్షుడు ఇలైపు శంకర్, పి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీపీ మండల్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలి



### బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిందెశ్వర్ ప్రసాద్ మండల్(బిపి మండల్)వర్ధంతి, జయంతి లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినాలుగా ప్రకటించి, అధికారికంగా నిర్వహించాలని బిసి కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం బీపీ మండల్ 106వ జయంతిని పురస్కరించుకొని, పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని మేదారం బస్ స్టాప్ వద్ద బీపీ మండల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి మండల్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ, బీసీలకు విద్యా ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్ల కల్పనలో బీపీ మండల్ ప్రధాన పాత్ర పోషించిన గొప్ప నాయకుడని కొనియాడారు. బీహార్ రాష్ట్రంలో యాదవ జమీందారీ కుటుంబంలో జన్మించిన ఆయన, దేశ పార్లమెంట్ సభ్యునిగా, సంఘసంస్కర్తగా, ఓబీసీ కమిషన్, మండల్ కమిషన్ చైర్మన్ గా వ్యవహరించారని తెలిపారు. ఇప్పటికైనా పార్లమెంటులో బీపీ మండల్ కమిషన్ నివేదికను పూర్తిస్థాయిలో అమలు చేసి, బిసి లకు చట్టసభలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ కుల గణన నిర్వహించి, ప్రస్తుతం అమలు చేస్తున్న విద్య ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిపాక రమేష్, వడ్నాల కొమురయ్య, చేగుంట సత్యనారాయణ, శేషయ్య, సమ్మయ్య, ఏనుగుల మహేష్, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని మదర్ థెరిస్సా పాఠశాలలో ఆదివారం శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో నిర్వహించిన నృత్య ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా అలరించాయి. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ఎన్జీవో కే భువనేశ్వరి మాట్లాడుతూ,పిల్లలు శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో నృత్యాలు చేసి, ఆటపాటలతో గడపడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలనే వేడుకలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఎడ్యుకేషన్ ట్రస్ట్ సభ్యులు దేవరాజ్ మాధవన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాలతో అల్లాడుతున్న కొల్లూరు గ్రామం



### గ్రామంలో పర్యటించిన సిపిఎం బృందం

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి

జిల్లాలోని కోటపల్లి మండలం కొల్లూరు గ్రామం విష జ్వరాలలో అల్లాడిపోతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ చెన్నూరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కొల్లూరు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంకె రవి, గ్రామంలో నెలరోజుల నుండి దళిత వాడలో ఉన్న ప్రతి కుటుంబం విష జ్వరాలతో అల్లాడుతున్నారని, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలు ఏం చేయాలో దిక్కుతోచక నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారని, దీంతో ప్రజలకు వైద్యం ఎంతవరకు అందుబాటులో అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. కొంతమంది తమ ప్రాణాలు కాపాడుకోవడం కోసం అప్పులు చేసి మరి, ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. సిపిఎం పార్టీ గత నెల రోజులలో ముందు నుంచే విష జ్వరాలు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించినప్పటికీ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, అధికారుల అలసత్వము వలనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు స్పందించి, అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. అదేవిధంగా దోమల మందు ఫాగ్గింగ్, బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం తదితర పారిశుధ్య పనులు చేయాలని సూచించారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో 24 గంటల వైద్యం అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. తూతూ మంత్రంగా మెడికల్ క్యాంపులు నిర్వహించకూడదని, ప్రజల ఆరోగ్యాలు బాగుపడేంత వరకు క్యాంపులు నిర్వహించి, ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బోడింకి చందు, నాయకులు ఉమారాణి, నాగజ్యోతి, సిడం సమ్మక్క, నగేష్, చంద్రన్న, మధుకర్, భోగే సత్యం, యామిని, సమత, రాజన్న, బాణయ్య, తిరుమల్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి ఎల్లంపల్లి



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

నాగులవంచ గ్రామానికి చెందిన ఎల్లంపల్లి సతీష్ అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సొంత గూట్లో చేరినారు.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
26-08-2024



# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రై సైకిళ్లు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

నాగులవంచ గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క చేతులమీదుగా దివ్యాంగులకు సొంత ఖర్చులతో ట్రై సైకిళ్లు అందజేశారు అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.పేదలకు వైద్యం నిమిత్తం ఆసుపత్రుల్లో మరియు పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందించడం జరిగిందన్నారు.దివ్యాంగులకు అమ్మ ఫౌండేషన్ ద్వారా ట్రై సైకిళ్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో అమ్మ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.కార్యక్రమంలోమాజీ ఎంపీపీకోపూరి పూర్ణయ్య, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి,మాజీ ఎంపీటీసీ బొర్ర ప్రసాద్,నారపోగు కొండల్ రావు, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, మైనార్టీ సెల్ అధ్యక్షులు పాషా, సేవాదళ్ అధ్యక్షులు పర్సగాని సతీష్, ఆత్మకూరి రవి,కంభం నాగయ్య , చింతకాని గ్రామ శాఖ అధ్యక్షుడు అబ్దుల్ మజీద్, వంగూరి రమేష్, పర్చగాని వెంకట్రాములు , కంచం కోటేశ్వరావు, కొంపల్లి శేషు,ఆలస్యం బసవయ్య,కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు,వెచ్చ మంగయ్య,ఏసు గోపయ్య ,ఎల్లంపల్లి సతీష్ ,కాసాని బాల కుమార్, గురజాలజ యకుమార్,ఎల్లంపల్లి అప్పారావు, నెల్లూరు రమేష్,వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌నీ కలిసిన తూము వినయ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ని ఆదివారం ఉదయం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పూల మొక్కని అందించి వారు నిర్వహిస్తున్న కార్య క్రమాలను కొనియాడుతూ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లోనీ పలు చెరువులను కూడా సందర్శించి అందులో నిర్వహించిన అక్రమ కట్టడాలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఓబిసి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ ఏవి రంగనాథ్ ని కోరడం జరిగింది.

## శ్రీ హేమదుర్గా మాత దేవాలయ 24వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, జీవిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ హేమదుర్గా మాత దేవాలయ 24వ వార్షికోత్సవా కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులు, గొట్టి ముక్కల వెంకటేశ్వర్ రావు తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ఆలయ ప్రాంగణం లో నిర్వహించిన అభిషేకాలు,హెూమం, కుంకు మార్చనలు, అన్నదానం కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీసులు ఎల్లపుడు ఉండాలని వారు ప్రార్థించారు.

## ఉచిత మేఘా వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న యశోద ఆసుపత్రి వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం కూకట్ పల్లి, బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరము ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ,మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు లు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు అని . ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగపరచుకోగలరని తెలిపారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న యశోద ఆసుపత్రి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయింపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ చౌదరి, డా వెంకట్ రావు, కె నాగరాజు, రవీందర్ రెడ్డి, అంజి రెడ్డి, సుభాష్ గౌడ్, సురేష్ గౌడ్, పృధ్వీ రాజ్, కల్యాణి, శారద తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హేమ దుర్గా మాత ఆలయం లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసిన ఆలయ వ్యవస్థాపకులు, ఇంచార్జ్ బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ముంబై జాతీయ రహదారి, ఆల్విన్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీ హేమ దుర్గా మాత ఆలయ 24వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ ప్రార్థిస్తూ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవితాలు గడపాలని శ్రీ హేమ దుర్గా అమ్మవారిని కోరడం జరిగింది, అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వేలాదిమంది భక్తులకు భోజన ప్రసాదాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బండి రమేష్ కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు వివిధ పార్టీకి చెందిన నాయకులు మీడియా సోదరులు పాల్గొనడం జరిగింది. శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, గంధం రాజు, శేరి సతీష్ రెడ్డి, సయ్యద్ బాబు, గంటా శ్రీనివాస్ గౌడ్, బేగంపేట రమేష్, సుబ్బు నాయుడు, టైగర్ రాజేష్, రమాదేవి, వనజ, రేష్మ, రోజా, రజిత తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందేలా చూడాలి




### ప్రజాస్వామ్యం రక్షించే విధంగా పోరాటాలు ఉండాలి

### బామ్ సేఫ్ క్లస్టర్ సమావేశాల్లో ప్రొఫెసర్ చిన్న సోమన్న

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిది

ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని గంగాపుత్ర భవన్లో బామ్ సేఫ్ క్లస్టర్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ముందుగా మదర్ తెరిస్సా సెంటర్ నుండి గంగాపుత్ర భవనం వరకు ర్యాలీగా వచ్చి బామ్ సేఫ్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బామ్ సేఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రొఫెసర్ చిన్న సోమన్న మాట్లాడుతూ... దేశంలో ప్రజాస్వామ్యం విరజిల్లాలంటే ప్రతి అట్టడుగు వర్గానికి పేద కుటుంబాలకు న్యాయం జరిగే వరకూ పోరాటాలు నిర్వహించాలని సూచించారు. పడుకో బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావాలంటే ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదువుకోవాలని, రాజ్యాంగాన్ని కింది స్థాయి వరకు తీసుకెళ్లినప్పుడే రాజ్యాంగం లో ఉన్న హక్కులు తెలుస్తాయి. హక్కులు తెలిసినప్పుడే రాజ్యాంగ విలువలను రాజ్యాంగ హక్కులను ఏ విధంగా కాపాడుకోవాలో తెలుస్తుందన్నారు. దేశంలో దాదాపుగా 6743 కులాలుగా ఈ భూస్వామ్య వ్యవస్థ బ్రహ్మణిజం కులాలుగా విభజించిందని అన్నారు. ఈ దేశ మూలవాసులుగా విదేశా ఉత్పత్తి కులాలుగా ముందు వరుసలో ఉండి అందరిని ఐక్యత చేయవలసిన అవసరం తక్షణం మన మీద ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో బామ్ సేఫ్ నాయకులు విజయ్ కుమారి, భాను సోముల, బోడ లక్ష్మణ్, భూక్య మీరన్న, దర్శనం రామకృష్ణ, కొండ పెద్దన్న, బుక్య సురేష్, నాగరాజు, డోలి సత్యనారాయణ, ఉక్కుల సదానందం, శ్రీధర్ పాల్గొన్నారు.

## విజయానంద్‌కు ఉత్తమ జేసీ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జీలకర్ర విజయనందుకు ఉత్తమ జె సి ఐ అవార్డు దక్కింది. హైదరాబాద్ లో నిర్వహించిన జేసీ అలుమ్ని క్లబ్ మిడ్ కాన్ఫరెన్స్ లో సెనేటర్ విజయానంద్ కు ఉత్తమ జేసీ సభ్యునిగా అవార్డ్ దక్కింది. ఈ అవార్డును జేసీ జాతీయ అధికారులు వినయ్ మెహత, మనోజ్ టక్కర్, జోన్ చైర్మన్ జీవీఎన్ రాజు, జోన్ అధ్యక్షుడు గోవింద్ కంకాణి చేతుల మీదుగా అందచేశారు. తాను చేసిన సేవ కార్యక్రమాలను గుర్తించి జేసీ అలుమ్ని క్లబ్ ఉత్తమ జేసీ సభ్యుడిగా అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందనీ, ఇకముందు కూడా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తానని, నాకు సహకరించిన దాతలు అమెరికాకు చెందిన హెల్ప్ టు అదర్స్ ప్రతినిధి కోరడా శ్రీలత, గుండు నరేష్ కు విజయానంద్ ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీ బోర్డు సభ్యులు డీవీఎస్ప గుప్త, నవీన్ చావ్లా, విశాఖ సమీర్, ఇందుర్ సభ్యులు లావణ్య , శ్రీహరి, ప్రసన్న పాల్గొన్నారు.

## లింగరాజు పల్లిలో గ్రామ దేవతలకు ఘనంగా బోనాల వేడుకలు నిర్వహణ



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా గ్రామ దేవతలకు బోనాల సమర్పించిన గ్రామ ప్రజలు. ముందుగా గ్రామంలోని ఆడపడుచులు అందరూ కలిసి ఐకమత్యంతో బోనాలు కోట మైసమ్మ చుట్టూ తిరిగి గ్రామంలోని బొడ్రాయి దగ్గరికి వెళ్లి అక్కడ బొడ్రాకి బోనాలుతొ చుట్టూ తిరిగి తరువాత కొందరు భక్తులు ముత్యాలమ్మ గుడికి మరియు మారెమ్మ అమ్మవారికి అక్కడికి వెళ్లి ప్రశాంతంగా బోనాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో కొబ్బరికాయ కొట్టి కుంకుమార్చనతో మొక్కులు తీర్చుకొని వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు గంధమల్ల దానయ్య గౌడ్ బొడిగె మైసయ్య గౌడ్ బొడ్డు పెల్లి ఉమా కృష్ణ మరియు గ్రామ పెద్దలు బొడిగె నరసింహ బొడిగ ఆనందు గంధ మల్ల గోపాల్ గంధ మల్ల నరసింహ బొడిగలింగస్వామి గంధ మల్ల బ్రహ్మయ్య నీళ్ల పాండు గొలనుకొండ నరేష్ గంగాధరి రాజు పబ్బు బిక్షపతి పబ్బు నరసింహ బొడ్డు పెల్లి వెంకటేశం గంగాధరి భాషయ్య గంగాధరి ఆశయ బోడిగే రాజు బొడిగె రవి మరి గ్రామపంచాయతీ సిబ్బంది రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సిర్పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ యువశక్తి, హైద్రాబాద్ సంస్కృతి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సిర్పూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, చాక్లెట్ ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల చదువులకు చేయూత నిచ్చేవిధంగా లయన్స్ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలను అందించడం హర్షణీయమని, ఇది విద్యార్థులకు చదువు మరింత చేరువ అయ్యేందుకు దోహదం చేస్తుందన్నారు. సంస్థ అధ్యక్షుడు వేంకటేశ్ మాట్లాడుతూ పిల్లలు శ్రద్ధగా చదువుకోవడమే గాకుండా ప్రస్తుత సమాజాన్ని పెడదోవ పట్టిస్తున్న మత్తుపదార్థాల వినియోగం పట్ల అప్రమత్తంగా ఉండాలని, చెడు వ్యసనాల వైపు పిల్లలు పయనించరాదన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు, ఇందూరు యువత స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ సహాయం అందుకుంటున్న విద్యార్థులు చదువులలో ఎదిగి బాధ్యతగల పౌరులై సమాజసేవలోనూ ముందుండాలన్నారు. అనంతరం విద్యార్థులందరికీ నోటుపుస్తకాలను, చాక్లెట్లను సంస్థ బాధ్యులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ఆకాశ్, ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, వందన, గాయత్రి, అక్బర్ బాషా, డాక్టర్ హజారే శ్రీనివాస్, డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సును సద్వినియోగం చేసుకోవాలి

### చేనేత, జౌళి శాఖ ప్రాంతీయ ఉప సంచాలకుడు రాఘవరావు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో చేపట్టనున్న మూడు సంవత్సరాల డిప్లమా కోర్సును చేనేత కుటుంబాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ ప్రాంతీయ ఉపసంచాలకు రాఘవరావు సూచించారు. నిజామాబాద్ చేనేత సహకార సంఘంలో నిర్వహించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో 3 సంవత్సరాల డిప్లమా కోర్సుల్లో ప్రవేశలలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా చేనేత, జౌళి శాఖ ప్రాంతీయ ఉప సంచాలకులు రాఘవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో మూడు సంవత్సరాల డిప్లమా కోర్సులకు దరఖాస్తులను స్వీకరించబడుతుందని, ఈ అవకాశాన్ని చేనేత కుటుంబాల విద్యార్థులు అందిపుచ్చుకొని ఆధునిక పద్ధతులను నేర్చుకొని చేనేత వృత్తికి ఆధునిక సాంకేతికతను జోడించి అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చే విధంగా తోడ్పడగలరని తెలిపారు. చేనేత కుటుంబాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కోర్స్ లో ప్రవేశాల కోసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 23 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు 25 సంవత్సరాల్లోపు ఉండాలన్నారు. ఈ ఐఐహెచ్ టీ లో అర్హత/సీటు సాధించిన విద్యార్థులకు నెలకు రూ.2500/- ల ఉపకార వేతనం అందించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరు సద్విని చేసుకోని చేనేత వృత్తి బంగారు భవిష్యత్తుకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ వరంగల్ ప్రాంతీయ ఉపాసంచాలకులు రాఘవరావు తో పాటు ఏ. ప్రవీణ్ రెడ్డి సహాయ అభివృద్ధి అధికారి, నిజామాబాద్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు దుద్దేటి రామకృష్ణ, ఆర్మూరు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కాముని రామకృష్ణ, బోధన్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు నారాయణ, చేనేత కమిటీ కార్యవర్గ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.





## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రొఫెసర్లకు బదిలీ



### సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ వైద్య విభాగం

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి సాధారణ బదిలీల వెళ్లిన ఆర్థోపెడిక్ ప్రొఫెసర్లకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ ఈ ఆసుపత్రి నుంచి బదిలీపై వెళ్లిన ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ పి. ఎల్. శ్రీనివాస్ ప్రొఫెసర్ల సేవలు మరువలేనివని, వారిని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని అన్నారు. వారిద్దరూ ఎంతో సమన్వయంతో సహకారంతో విధులను నిర్వహించే వారిని చూసి మనం ఎంతో నేర్చుకోవాలని సూచించారు. వీరిద్దరి హయాంలో ఎన్నో శస్త్ర చికిత్స లను నిర్వహించారని, వాటిలో ముఖ్యంగా ప్రపంచ ఆర్థరైటిస్ దినోత్సవం రోజున పేద గ్రామ రోగులకు ఒకే రోజులో 10 మోకాలు కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలు చేశారు. ఇప్పటివరకు 300కి పైగా మోకాలు కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలు చేయబడ్డాయనీ, 100 కంటే ఎక్కువ వెన్నెముక స్థిరీకరణ శస్త్రచికిత్సలు నిర్వహించబడ్డాయనీ, 100 కంటే ఎక్కువ ఇలిజారోవ్ కేసులు, 50కి పైగా పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జరీలు చేయడం జరిగిందని కొనియాడారు. అనంతరం వారిని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ పి. ఎల్. శ్రీనివాస్ మాట్లాడుతూ నిజామాబాద్ ఆసుపత్రితో ఉన్న అనుబంధం మరువలేనిదని ఇక్కడ సిబ్బంది చాలా సహకరించారని, వారందరికీ ముఖ్యంగా సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్ధమానుకోట వాసికి డాక్టరేట్

- వర్ధమానుకోట మట్టిలో మెరిసిన మణిరత్నం మట్టిపెళ్ళి రామచంద్ర డాక్టరేట్
- ఉద్యోగం కన్నా ఉద్యమ స్ఫూర్తి గొప్పగా ఎందరికో స్ఫూర్తిదాయకం నిలిచిన వ్యక్తి..

టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం



సూర్యాపేట జిల్లా నాగారం మండలం, వర్ధమానుకోట గ్రామానికి చెందిన మట్టిపెల్లి చక్రయ్య (లేట్) – కొమురమ్మ దంపతుల రెండవ కుమారుడైన మట్టిపెల్లి రామచంద్రు కి ప్రొఫెసర్ చెన్న కృష్ణారెడ్డి పర్యవేక్షణలో " హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ అనాలసిస్ ఆఫ్ ఎంహెచ్డి నాన్– న్యూటోనియన్ నానో ఫ్లూయిడ్స్ ఫ్లో విత్ గైరోటాక్టిక్ మైక్రో ఆర్గానిసమ్స్ ఇన్ ఎ పోరస్ మీడియం ఓవర్ డిఫరెంట్ జామెట్రీస్" అనే అంశంపై పరిశోధనలు చేసి గ్రంథాన్ని సమర్పించినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును ప్రకటించింది. రామచంద్రు విద్యాభ్యాసం తన స్వగ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు పూర్తి చేసి, ఉన్నత విద్యను అభ్యసించాలన్న పట్టుదలతో ఇంటర్, డిగ్రీ అనంతరం పీజీ, బీఈడీ ఎంట్రెన్స్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఎమ్మెస్సీ, బీఎడ్ ఉస్మానియా క్యాంపస్ లో పూర్తి చేశారు. విద్యాభ్యాసం చేస్తూనే తెలంగాణ వస్తే మన జీవితాలు మారతాయి తెలంగాణ నిర్మాణం మా హక్కు అంటూ తెలంగాణ ఉద్యమంలో డిగ్రీ చేస్తున్న నాటి నుండే సూర్యాపేట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టెంట్ వేసి నిరాహార దీక్షలు, పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. నాడు జెఏసి తలపెట్టిన విద్యార్థి మహా గర్జనకు సూర్యాపేట నుండి విద్యార్థులను మమేకం చేసి కొట్లాడిన వారిలో తను ఒక్కడు. ఆ తర్వాత వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో పోలికేక సభకు పూర్వ నల్గొండ జిల్లా అర్వపల్లి నుండి కాకతీయ యూనివర్సిటీ పోలికేక సభ వరకు 150 కిలోమీటర్ల మేర పది రోజులపాటు పాదయాత్ర చేసి పోలి కేక సభలో పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా 18 మార్చ్ 2011 రోజున తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశ పెట్టాలని 33 మందితో ఆమరణ నిరాహార దీక్షను చేపట్టిన వారిలో రామచంద్రు(చందు) ముఖ్యుడు. దీక్షను ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం 5 రోజుల అనంతరం నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఉద్యమంలో జేఏసీ తలపెట్టిన ఎన్నో ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని జైలు గోడల మధ్య బతికి, లాఠీ దెబ్బలు సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల్లో పాల్గొన్నారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక బోధన మీద ఉన్న మక్కువతో మహాత్మ గాంధీ యూనివర్సిటీ లో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, గణిత శాస్త్రం మీద ఉన్న ఆసక్తి, కొత్త ఆవిష్కరణలు చేయాలన్న తపనతో పీహెచ్డీ లో జాయిన్ అయ్యి ఉత్తమ జర్నల్స్ లలో పరిశోధన పత్రాలు ప్రచురితం చేసి ఉస్మానియా యూనివర్సిటీ కి థీసిస్ సమర్పించినందుకు గాను ఓయూ డాక్టరేట్ పట్టాను ప్రకటించింది. 100 యేండ్ల చరిత్ర కలిగిన ప్రతిష్ఠాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి పట్టా అందుకోవడం పట్ల ప్రొఫెసర్లు ,మిత్రులు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు రామచంద్రును అభినందించారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



స్థానిక మండల కేంద్రానికి చెందిన గంగరబోయిన యాకయ్య (65) తండ్రి సోమయ్య. గ్రామపంచాయతీ అవుట్సోర్సింగ్ సిబ్బంది.ఈ నెల 23 సాయంత్రం తుమ్మిడి చెరువులో చేపల వేటకు వెళ్ళగా వల కాళ్లకు చుట్టుకొని ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందాడు. కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనైనదని ఎస్ఐ ఝాన్సీ తెలిపారు.

## ప్రభుత్వ భవనాలు ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు

తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పడిన నాగారం మద్దిరాల అడ్డగూడూరు మండలాలలో ప్రజా పాలన కొరకు ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ వినతి పత్రం అందజేసి ప్రభుత్వ భవనాలు ఏర్పాటుకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు కాంగ్రెస్ నాగారం మండల అధ్యక్షులు తోడుసు లింగయ్యలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. గత ప్రభుత్వం ప్రభుత్వ భవనాల ఏర్పాటును విస్మరించి స్వలాభమే ధ్యేయంగా పనిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కన్నెబోయిన వెంకట భిక్ష జాజుల వీరయ్య నాతి వీరమల్లు ఇంద్రసేనారెడ్డి సోమయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపుగా ఐనవోలు ఆలయ ఈవోకు డాక్టరేట్ ప్రదానం


టైమ్స్ఆఫ్ వార్త–ఐనవోలు:




సాంస్కృతిక సాహితీ సేవా ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా వారి సౌజన్యంతో ఆదివారం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావుకు హైద్రాబాద్ రవీంద్రభారతిలో దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రదానం చేశారు. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గుర్తించి, డాక్టరేట్ బిరుదును ప్రధానం చేయడం జరిగిందని, అద్దంకి నాగేశ్వర్ రావు ఆనందం వ్యక్తం చేశారు.

## లిఫ్ట్ ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



హైదరాబాద్ లోని మెహదీపట్నంలో లిఫ్ట్ ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. మెహదీపట్నం పరిధిలోని ప్రియా కాలనీ గుడిమల్కాపూర్ లోని వకాస్ అపార్ట్ మెంట్ లో లిఫ్ట్ రాకముందే డోర్ ఓపెన్ కావడంతో లిఫ్ట్ గుంటలో పడి వ్యక్తి చనిపోయాడు. ఆ అపార్టుమెంట్ నాలుగో ఫ్లోర్ లో ఉంటున్న సమీ ఉల్లా బైగ్ (55) లిఫ్ట్ బటన్ ప్రెస్ చేయగా డోర్ తెరుచుకుంది.. అయితే లిఫ్ట్ రాకముందే డోర్ ఓపెన్ అయింది. అది గమనించని బైగ్ ముందుకు వెళ్లగా 4వ అంతస్తు నుంచి లిఫ్ట్ గుంటలో పడ్డాడు.. విషయం తెలుసుకున్న అపార్టు మెంట్ వాసులు, కుటుంబ సభ్యులు బైగ్‌ను బయటితీసి ఆస్పత్రికి తరలించారు.. అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు.

## ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

- గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యమే బాలవికాస లక్ష్యం
- బాలవికాస ఏరియా కో-ఆర్డినేటర్ పిట్టల రాణి

టైమ్స్ఆఫ్ వార్త–వర్దన్నపేట:




ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలవికాస ఏరియా కో ఆర్డినేటర్ పిట్టల రాణి సూచించారు. ఆదివారం మండలంలోని కట్ర్యాల గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మినరసింహ ఆసుపత్రి వారి సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్యుల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సామాజిక స్పృహతో గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 150 మందికి పైగా వైద్య పరీక్షలు చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు నిఖత్, ఆసుపత్రి పిఆర్వో సుభాష్, పాషా, సిస్టర్స్ ప్రసన్న, కృష్ణవేణి, బాలవికాస ప్రతినిధులు ఫాతిమా, స్వాతి, అనురాధ, చందన తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో ఉచిత మెడికల్ క్యాంపు



టైమ్స్ఆఫ్ వార్త–వర్దన్నపేట:

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 9వ వార్డ్ లో ఆదివారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో జ్వరం సర్వే, బీపీ, షుగర్ టెస్ట్ లు చేయడం జరిగిందని వార్డ్ కౌన్సిలర్ మంచాల రామకృష్ణ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, ఆశాలు కళ్యాణి, రమ, శ్రవంతి, అనిత, మంగమ్మ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టి.డబ్ల్యూ.జె.ఎఫ్ మూడవ జిల్లా మహాసభలు

- అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందివ్వాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలి
- సూర్యాపేట జిల్లా టి.డబ్ల్యూ.జే.ఎఫ్ అధ్యక్షులు అయిత గాని రాంబాబు

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





సూర్యాపేట పట్టణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడవ జిల్లా మహాసభలు జడ్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అయిత గాని రాంబాబు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు అందివ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని తెలియజేశారు. ఇంటి మీడియా రాష్ట్ర కౌన్సిలర్ గా గుండగాని జమున, నియమితులయ్యారు. ఎలక్ట్రానిక్ మీడియా సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులుగా తుంగతుర్తి మండలం కర్విలాల గ్రామానికి చెందిన వెలుగు సైదులు, బిగ్ టీవీ రిపోర్టర్ టి డబ్ల్యూ జే ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది తుంగతుర్తి ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు సైదులకు అభినందనలు తెలియజేశారు. ప్రింట్ మీడియా సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శిగా తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన వంగాల వెంకన్న, వెంపటి గ్రామానికి చెందిన బొమ్మరబోయిన శ్రీనివాస్‌లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ తుంగతుర్తి మండల అధ్యక్షులు ఓరుగంటి సుభాష్, గుండగాని జమున,యనగందుల అశోక్, అబ్బ గాని వేణు, పోతరాజు వెంకన్న, పెండెం శశిధర్, గుండగాని క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

# రంగసాయిపేటలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు

### పోచమ్మ తల్లి బోనం ఎత్తిన కార్పొరేటర్ చందన పూర్ణచందర్



టైమ్స్ఆఫ్ వార్త–వరంగల్:

గ్రేటర్ వరంగల్ నగరంలోని రంగసాయిపేట 42వ డివిజన్లో పోచమ్మ తల్లి దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కుటుంబ సభ్యులతో పోచమ్మ తల్లి ఆలయానికి విచ్చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు బోనాలతో ఆలయ ప్రాంగణం అంతా పోచమ్మ తల్లికి జై అంటూ ఆలయం చుట్టూ నెత్తిపై బోనాలు ధరించి, ఆలయం చుట్టూ తిరిగారు. అమ్మవారికి బోనం చెల్లించి, నైవేద్యాలు, బెల్లం శాఖ, నూతన వస్త్రాలు, కానుకలు, కోళ్లు, మేకపోతులను సమర్పించారు. తల్లి పోచమ్మ తల్లి మమ్మల్ని అందరినీ చల్లంగా చూడు తల్లి అంటూ పోచమ్మ తల్లిని భక్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.





## ఐనవోలు ఎంజెపి పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




**టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:**

హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ఎంజెపీ పాఠశాలలో ఆదివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ శ్రీకృష్ణుని వేషాధారణతో అలంకరించుకుని సందడి చేశారు. చిన్నారులు కేరింతలతో, ఆటపాటలతో పాఠశాల మొత్తం సందడి నెలకొంది. దీనిలో ముఖ్యంగా ఉట్టి కొట్టె కార్యక్రమం ఏర్పాటు చేసి, పిల్లల చేత ఉట్టి కొట్టించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ.. పిల్లలందరికీ చిన్నతనం నుండే మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించి, ప్రజలంతా సమానమే అని విద్యార్థులచే పలికించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్ ప్రభుత్వ బాలికల ఆశ్రమ

# వసతి గృహాలలో తనిఖీలు

### రికార్డులు, హాజరు పట్టికలు పరిశీలించిన కలెక్టర్ సత్య శారదా





**టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదివారం వర్ధన్న పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను, ఎస్సీ బాలికల వసతి గృహాన్ని, ఇల్లంద గ్రామంలోని కేజీబీవీను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వసతి గృహాల రికార్డులు, విద్యార్థుల హాజరు పట్టికను, పరిశీలించి, విద్యార్దులకు కావాల్సిన సౌకర్యాల గురించి అడిగి, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలల్లోని పిల్లలకు మౌలిక వసతులు, బోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయి అనే విషయాన్ని పిల్లలతో స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులను పలు సబ్జెక్టులకు సంబంధించి



హాస్టల్లో భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

ప్రశ్నలను అడిగి, సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్య మైన విద్య అందించడంతో పాటు, భోజనం మెనూప్రకారంగా పౌష్టిక ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఇల్లంద కెజిబివిలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను తెరచి, ఫిర్యాదులను పరిశీలించారు. అనంతరం బోజన తయారు గది, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలను పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పాఠశాలను, పరిసర ప్రాం తాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, పరిసరాల్లో పేరుకు పోయిన పిచ్చి మొక్కలను తొలగించాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ప్రాధానోపాధ్యులు, నిర్వహాకులు, సిబ్బంది, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులూ..ఖబడ్దార్!

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ప్రభుత్వ స్థలాలు పేదవాడికే ద క్కాలని, బడాబాబులకు రిజిస్ట్రేషన్ చేస్తే సహించేది లేదని, తప్పు చేసిన అధికారులపై చర్యలు ఉంటాయని రెవెన్యూ, గృహనిర్మా ణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఎంసిఆర్‌హెచ్‌ఆర్డీ లో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులతో సమావేశమైన ఆయన శాఖ పనితీరుపై సమీక్ష జరిపారు. దీంతోపాటు అధికారులతో ముఖాముఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందు కు ఉద్యోగులు నిజాయితీ, అంకితభావంతో పని చేయాలని మం త్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్ర జలకు ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా సేవలు అందించాలని ఆయన సూచించారు. అలాగే సబ్ రిజిస్ట్రా ర్ కార్యాలయాల అద్దెలు, విద్యుత్ ఛార్జీలు, అద్దె వాహనాల ఛా ర్జీలు తదితర మొదలైన వాటికి అవసరమైన బడ్జెట్ అవసరాలను త్వరలో క్లియర్ చేస్తామని ఆయన ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ శాఖకు శాశ్వత ప్రభుత్వ భవనాల ఆవశ్యకతను మం త్రి ప్రస్తావిస్తూ, త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తున్నామని, దీని కింద అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రెండేళ్లలో ప్రభుత్వ భవనాల్లో పనిచేయడం ప్రారంభిస్తాయని మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాల్లోని రిజిస్ట్రేషన్ శాఖల్లో ఉన్న మంచి విధానాలను మన రాష్ట్రంలో కూడా పాటించేలా అధ్యయనం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలను అందించేందుకు వీలుగా కొత్త టెక్నాలజీలను అవలంభించాల్సిన అవసరాన్ని ఆయన తెలియచేశారు. ప్రభుత్వ కార్యదర్శి, స్టాంపులు రిజిస్ట్రేషన్ల కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి రిజిస్ట్రేషన్ శాఖ పనితీరు గురించి సంక్షిప్త వివరణ ఇచ్చారు. 2014లో రూ.2,746 కోట్లుగా ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గతేడాది 14,588 కోట్లకు చేరుకుందని, మంత్రి మార్గదర్శకత్వంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీలు సజావుగా పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వార్షిక నివేదికను మంత్రి విడుదల చేశారు.



### అధికారులను తలెత్తుకునేలా చేస్తా

కొందరు అధికారుల పనితీరు బాగాలేదని, అధికారుల పనితీరు మార్చుకోకపోతే ఎంతటి వారిపై అయినా చర్యలు తీసుకోక తప్పదన్నారు. అధికారులు మానవత్వంతో పనిచేయాలని, రెవెన్యూ వ్యవస్థకు మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. తనకు ఎవరి మీద కోపం లేదని, ప్రభుత్వ పరిధిలోని అన్ని శాఖలను నిరంతరం పర్యవేక్షిస్తుంటానని, అధికారులను తలెత్తుకునేలా చేస్తానని మంత్రి పొంగులేటి చెప్పారు. ఇక అధికారుల పదోన్నతులు, బదిలీల విషయంలో ఎవరి ప్రమేయం అవసరం లేదని, రాజకీయ నాయకుల పైరవీలతో వచ్చినా వృథా ప్రయాసే అవుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. అన్నీ తానే చూసుకుంటానని, ఎవరైతే శాఖకు మంచి పేరు తీసుకొస్తారో వారిని గుర్తిస్తానని అధికారులకు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే తమిళనాడులోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో అవలంభిస్తున్న విధానాలను అధికారులు అధ్యయనం చేశారని, త్వరలో కర్ణాటక, మహారాష్ట్రల్లోనూ అధికారులు అధ్యయనం చేసి నివేదిక ప్రభుత్వానికి ఇవ్వాలని మంత్రి ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఐజిలు, డిఐజిలు, జిల్లా రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## భగవద్గీత స్ఫూర్తితోనే..ఆక్రమణల కూల్చివేతలు..

(మొదటి పేజీ తరువాయి)..

సమస్య వస్తే.. ఈ జలాశయాలే నగరవాసుల దాహార్తిని తీర్చాయి. అలాంటిది కొంతమంది శ్రీమంతులు, గొప్పవ్యక్తులుగా పేరుపొందిన వారు చెరువుల్లో ఫాంహౌసలు నిర్మించుకొని, వాటి నుంచి పారే మురుగు కాల్వలను నగరానికి తాగునీరు సరఫరా చేసే జంట జలాశయాల్లో కలిపారు. సామాన్యుల తాగునీటి చెరువుల్లో మురుగు నీరు కలపడాన్ని చూస్తూ ఊరుకొంటే, అక్రమ నిర్మాణాలను అలానే వదిలేస్తే ఇక నేను ప్రజాప్రతినిధిగా విఫలమైనట్టా? కాదా?" అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అందుకే తనపై ఎంత ఒత్తిడి వచ్చినా, మిత్రులకు ఫాంహౌసలున్నా.. ఏవీ వదలకుండా హైడ్రా సంస్థను ఏర్పాటు చేశామని, చెరువుల్లో ఉన్న అక్రమ కట్టడాలను కూలగొడుతున్నామని ఆయన వివరించారు.

### కక్ష సాధింపులకు తావు లేదు..

చెరువులను ఆక్రమించిన వారిలో కొందరు ప్రభుత్వాన్ని, సమాజాన్ని అత్యంత ప్రభావితం చేయగలిగిన స్థానాల్లో ఉన్నారని సీఎం రేవంత్ తెలిపారు. మరికొందరు ప్రత్యక్షంగా ప్రభుత్వంలో భాగస్వాములుగానూ ఉండవచ్చునని, అయినా.. వాటన్నింటినీ పట్టించుకోదలచుకోలేదన్నారు. ఇది రాజకీయాలకు సంబంధం లేనిదని, కొందరు రాజకీయ నాయకులను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన కార్యక్రమం కాదని స్పష్టం చేశా రు. ఇందులో ఎలాంటి కక్ష సాధింపులకు తావు లేదని పేర్కొన్నారు. "ప్రకృతి సంపదను విధ్వంసం చేస్తే అది మన మీద కక్ష కడుతుంది.ప్రకృతి ప్రకోపిస్తే ఏం జరుగుతుందో చెన్నై, ఉత్తరాఖండ్, కేరళలోని వయనాడ్ ఉదంతాలను చూశాం. ఈ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అయినా హైదరాబాద్‌ను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. అందుకే నగరంలోని చెరువులను కాపాడే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుంది. ఎవరేమి అనుకున్నా, మా మీద ఎన్ని ఒత్తిళ్లు తెచ్చినా.. వాటన్నింటినీ పక్కనబెట్టి మరీ చెరువులను ఆక్రమించుకున్న వాళ్ల భరతం పడతాం. మా ప్రభుత్వం తలపెట్టిన ఈ ధర్మ యుద్ధానికి ప్రజలంతా అండగా నిలవాలి, సహకరించాలి" అని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## మహిళలపై నేరం.. క్షమించరాని పాపం

(మొదటి పేజీ తరువాయి)..



కోల్‌కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాలలో ట్రైనీ డాక్టరుపై జరిగిన అత్యాచారం, హత్య సంఘటనను తక్కువగా చూపించే ప్రయత్నం చేశారంటూ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కపిల్ సిబల్‌పై మాజీ అధ్యక్షుడు ఆదిశ్ అగర్వాలా విమర్శలు చేశారు. ఆ సంఘటనను ఖండిస్తూ సిబల్ పేరున విడుదలైన బార్ తీర్మానాన్ని వెంటనే ఉపసంహరించుకొని 72 గంటల్లోగా క్షమాపణలు చెప్పాలని, లేకుంటే అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. అసలు ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టి ఆమోదం తీసుకోకుండానే తీర్మానాన్ని ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. ఆ తీర్మానం చెల్లదని తెలిపారు.

### తెలుగు భాష అద్భుతం

తెలుగు అద్భుతమైన భాష అని మోదీ 'మన్ కీ బాత్'లో కొనియాడారు. ఈ నెల 29న తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచంలోని తెలుగు వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 19న రక్షాబంధన్‌తో పాటు 'ప్రపంచ సంస్కృత దినోత్సవం' కూడా జరుపుకున్నామని మోదీ గుర్తు చేశారు. విదేశాల్లోనూ సంస్కృతంపై అధ్యయనాలు జరుగుతున్నాయని చెప్పారు.

# ఒక్క అంగుళం కూడా కబ్జా చేయలేదు : నాగార్జున

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

ఎన్ కన్వెన్షన్ సెంటర్ వివాదంపై టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున మరో ట్వీట్ చేశారు. ఎన్ కన్వెన్షన్ ను పక్కా పట్టా ఉన్న భూమిలో నిర్మించినట్లు మరోసారి స్పష్టం చేశారు. ఒక్క అంగుళం భూమి కూడా మేం ఆక్రమించలేదని, అయితే సెలబ్రిటీల విషయం వచ్చే సరికి భూతద్దంలో పెట్టి చూస్తారని నాగ్ తన ట్వీట్ లో రాసుకొచ్చారు. ప్రియమైన అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ అంటూ కీలక విషయాలు పోస్ట్ చేశారు. ఎన్ కన్వెన్షన్ లో కొన్ని ఎకరాల భూమి కబ్జా చేసి నిర్మించినట్లు హైడ్రా శనివారం కీలక ప్రకటన చేయడం తెలిసిందే. అందుకు నాగార్జున కౌంటరిస్తూ ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి తుమ్మిడికుంట చెరువు భూమిలో ఎలాంటి ఆక్రమణ జరగలేదని 24 ఫిబ్రవరి 2014న కోర్టు తీర్పు (%వాతీ%.3943/2011) ఇచ్చినట్లు నాగార్జున స్పష్టం చేశారు. హైకోర్టులో ఇదే విషయాన్ని ప్రస్తావించినట్లు చెప్పారు. చట్టాలను తానెప్పుడూ గౌరవిస్తానని, ఎన్ కన్వెన్షన్ కు సంబంధించి ఎలాంటి ఊహాగానాలు, అవాస్తవాలు ప్రచారం చేయవద్దని కోరారు. వాస్తవాలు చెప్పడానికి తాను ఈ ట్వీట్ చేశానని, తమది పట్టా భూమి అని, ఒక్క అంగుళం కూడా కబ్జా చేసింది కాదని నాగ్ మరోసారి పునరుద్ఘాటించారు.





**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066